వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 19 ఆగష్టు 2025

బ్రహ్మ జననానికి సాక్షిగా వికసించిన దివ్య పుష్పం ముగ్ధ మనోహరం

రామసముద్రం ఆగస్టు 18 ప్రభాతవార్త

మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమల రెడ్డిపల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి కళావతమ్మ వారి పెరట్లో సోమవారం వారం రాత్రి పుష్పలు వికసించాయి పుష్పలను చూసి గ్రామంలో ప్రజలు పులకించిపోయారు. చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు బ్రహ్మ కమలం హారతి పట్టి పూజలు చేశారు.సాయంత్రమే మొక్కకు మొగ్గలు కనిపించడంతో ఎప్పుడు ఇప్పుడా అని అందరూ ఎదురు చూసారు. అనుకున్నట్టుగానే గంట తరువాత మెల్లి మెల్లగా విప్పుతూ పుష్పము గా మారింది. ఎక్కడో కాశ్మీర్, హిమాలయ ప్రాంతాలకే పరిమితమైన బ్రహ్మ కమలము ఇప్పుడు పలు ఇళ్లల్లో వికసిస్తుంది.కేవలం రెండు గంటలు మాత్రమే ఉన్న ఈ పుష్పం తరువాత వాడిపోయింది.ఈపుష్పములను కుటుంబ సభ్యులు తో పాటు గ్రామ ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ కు సంధ్య.

తంబళ్లపల్లె ఆగస్టు 18 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం కన్నె మడుగు హై స్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థిని టి సంధ్య జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కన్వీనర్ నరసింహులు, జిల్లా కార్యదర్శి గౌతమ్, రాష్ట్ర షూటింగ్ బాల్ సెక్రెటరీ పరుశురాముడు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 25, 26 తేదీలలో వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో సంధ్య పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయ లో జరిగే 44వ జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో సంధ్య పాల్గొంటుందని హై స్కూల్ హెడ్మాస్టర్ మదన్మోహన్, పిడి ఖాదర్ బాషా, ఎస్ ఎం సి చైర్మన్ రెడ్డి శేఖర్ లు తెలిపి జాతీయ పోటీలకు సంధ్య ఎంపిక కావడంపై ఎంఈఓ త్యాగరాజు, ఉపాధ్యాయులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

స్టేట్ గెస్ట్ హౌస్ నందు ప్రజాదర్బార్

రాయచోటి పట్టణం, ఆగస్టు 18: ప్రభాతవార్త

స్టేట్ గెస్ట్ హౌస్ నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రోజు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్టేట్ గెస్ట్ హౌస్ నందు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించి, రెవిన్యూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

రైతులను మోసం చేస్తే
సహించం: సబ్ కలెక్టర్ భరోసా

కలెక్టర్ ఆదేశాలనూ ఖాతరు చేయని బొప్పాయి దళారులు

రైతుల నుంచి టన్నుకు వంద కిలోల దందా

సబ్ కలెక్టర్ భావనకు బొప్పాయి దళారులపై ఫిర్యాదు చేస్తున్న రైతు సంఘం

రాజంపేట, ఆగస్టు18 ప్రభాతవార్త

రైల్వే కోడూరు ప్రాంతంలో బొప్పాయి దళారులు అధికారులను ఖాతరు చేయడం లేదు. స్వయంగా జిల్లా కలెక్టర్ రైతులతోనూ, దళారులతోనూ, బొప్పాయి వ్యాపారులతోనూ సమావేశాలు ఏర్పాటు చేసి రైతులను దోచుకోవద్దని న్యాయం చేయాలని చెప్పినా వారి మాటలను పట్టించుకోవడం లేదు. ఆ తర్వాత రాజంపేట సబ్ కలెక్టర్ భావన వెళ్లి మరో సారి కూడా రైతులు ,దళారులు తో సమావేశం అయ్యారు. అధికారులకు హామీ ఇచ్చింది ఒకటి. క్షేత్రస్థాయిలో జరుగుతున్నది ఒకటి. ఇదే విషయాన్ని రైతు సంఘం నాయకులు, సిపిఎం నాయకులు, సోమవారం ప్రజా పరిష్కార వేదికలో రాజంపేట భావనను కలిసి తమ గోడును వెలిబుచ్చారు. కొద్ది రోజులు మాత్రమే తొమ్మిది రూపాయల ధర పలికిందని, ఆ తర్వాత కిలో బొప్పాయి కాయలు ఆరు, ఏడు అడుగుతున్నారని, కొందరు రైతులు విధి లేని పరిస్థితుల్లో అమ్మాల్సి వస్తుందని రవాణా సమయంలో ఎక్కడా అధికారుల క్రాస్ చెకింగ్ లేదని ఫిర్యాదు చేశారు. ప్రధానంగా టన్ను కాయలు ఏ రైతు దగ్గర కొనుగులు చేసినా దళారులు ఒప్పందం ముక్కు పిండి 100 కిలోలు సూటు పేరుతో దందా చేస్తున్నారని వివరించారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ రైతులను దోచుకోవాలంటే ఒప్పుకునే పరిస్థితి లేదని వారికి స్పష్టం చేశారు. ఇప్పుడు దాకా హెచ్చరిక మాత్రమే చేశామని యాక్షన్ ప్లాన్ అమలు చేస్తామని, కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం జోక్యం చేసుకొని మార్కెట్ ద్వారా కనీస ధ ర 15 రూపాయలు నిర్ణయించి కొనుగోలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు, చిట్వేల్ రవికుమార్,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు పంది కాళ్ళ మణి, రైతు సంఘం చిట్వేలు మండలం కన్వీనర్ ఏదో ఒకటి ఆదినారాయణ, కో కన్వీనర్, శివకృష్ణ చౌదరి, ఈశ్వరయ్య, వెంకటరత్నం, రైల్వేకోడూర్ రైతు సంఘ నాయకులు, సుబ్బరాజు, కే.బాల, వి.హరిబాబు, ఓబులవారిపల్లి మండలం నాయకులు, శి వ కుమార్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

పింఛా ప్రాజెక్టు నుండి నీటి విడుదల - వరదనీటికి పూజలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

పింఛా ప్రాజెక్టు జలాశయం నుండి అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సోమవారం గేట్లు ఎత్తి దిగువకు వరద నీటిని విడుదల చేశారు. నీటిని విడుదల చేసిన నేపథ్యంలో చేయ్యేరునది దిగువ పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. సోమవారం పింఛా ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లుతున్న దృష్ట్యా జలహారతితో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. . గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పింఛా ప్రాజెక్టుకు భారీ ఎత్తున వర ద నీరుతో పింఛా ప్రాజెక్ట్ నిండిన నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పింఛా ప్రాజెక్టు కెపాసిటీ 327.60 ఎం సి ఎఫ్ టి కు చేరుకుందన్నారు. ప్రాజెక్టు నుండి కిందకు నీటిని విడుదల చేయడంతో కుడి కాలువ ఆయకట్టు ద్వారా 2,211 ఎకరాలకు, ఎడమ కాలువ ఆయకట్టు ద్వారా 1,562 ఎకరాలకు మొత్తం 3,773 ఎకరాలకు సాగు మరియు త్రాగునీటి అవసరాలకు నీతిని అందించడం జరుగుతోందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సాగు మరియు తాగునీటి కి ఎటువంటి నీటి సమస్య ఉండదన్నారు. వర్షాల కారణంగా వరద ముప్పును తగ్గించడానికి ఫ్లడ్ గేట్లను అర అడుగు మేర ఎత్తడం జరిగిందని కుడి, ఎడమ కాలువకు సంబంధించిన చెరువులకి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఎడమ కాలువకు సంబంధించిన చెరువులకు నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా, ప్రాజెక్టు దిగువన ఉన్న గ్రామాల ప్రజలు మరియు పశువుల కాపరులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటరామయ్య, డిఈ చెంగల్ రాయులు, తాసిల్దార్, నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట ఆర్టీసీ డిపోలో
స్టూడెంట్ పాస్‌కు అదనపు వసూళ్లు

జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

రాజంపేట, ఆగస్టు18 ప్రభాతవార్త

రాజంపేట ఆర్టీసీ డిపోలో స్టూడెంట్ పాసుల కోసం వెళ్తున్న విద్యార్థుల నుంచి నిర్దేశించిన సొమ్ము కంటే అదనంగా 40 నుంచి 50 రూపాయలు వసూలు సర్వీస్ ఛార్జ్ పేరుతో వసూళ్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి కె . అభిషేక్ అనే విద్యార్థి ఫిర్యాదు చేశాడు. అభిషేక్ రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేటలోని డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ కాలేజీలో మొదటి సంవత్సరం బీఎస్సీ హార్టికల్చర్ చదువుతున్నాడు. రాజంపేట బస్ పాస్ కౌంటర్లో ప్రతినెల రెన్యువల్ సమయంలో ప్రతి పాస్ కు అదనంగా సర్వీస్ చార్జీ పేరుతో 40 నుంచి 50 రూపాయలు వసూలు చేస్తున్నారు .ఈ విషయంపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసాడు. ఈ విషయంపై ఆర్టీసీ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి స్టూడెంట్ దగ్గర స్టేట్మెంట్ కూడా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పాస్ రెన్యూవల్ కోసం రాజంపేట ఆర్టీసీ బస్సు పాస్ కౌంటర్ వద్దకు వెళ్లగా అక్కడ బస్సు కౌంటర్ నిర్వాహకులు కిషోర్ నా మీదనే ఫిర్యాదు చేస్తావా నీకు పాస్ ఇచ్చే ప్రసక్తే లేదంటే స్పష్టం చేశాడు. ఈ విషయాన్ని డిపో మేనేజర్ రమణయ్య సిఐ మాధవి లత, ఇతర అధికారులకు విద్యార్థి ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా మరలా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విద్యార్థి అభిషేక్ కోరాడు.

కాలనీ రోడ్డు దుస్థితి బాగుపడదా

పెనగలూరు ఆగస్టు 18 ప్రభాతవార్త

కాలనీకి నీరు సరఫరా చేసే మోటారు వరకు ఉన్న దారి దుస్థితి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల నిర్మించిన జగనన్న కాలనీకి వెళ్లే దారి బాగుపడదాయని స్థానికులు, కాలనీవాసులుఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగేళ్లుగా కాలనీలో జగనన్న ఇళ్ల నిర్మాణం జరుగుతుండగా 25 శాతం మాత్రమే ఇల్లు పూర్తి అయ్యాయి మిగిలిన 75శాతం వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఆరోగ్య కేంద్రం వెనకాల నుంచి కాలనీలోకి వెళ్లే దారి దుర్భరంగా మారడంతో ఇళ్ల నిర్మాణ సామగ్రిని కాలనీలోకి తీసుకొచ్చేందుకు చిన్నచిన్న వాహనాల సైతం దారి బాగాలేక రావడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో, ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మాత్రం ఇల్లు త్వరగా నిర్మించి పూర్తి చేసుకోవాలని తెలుపుతున్నారే తప్ప కాలనీవాసులు దారి బాగా చేయమని అడుగుతున్న సమస్యకు పరిష్కారం మాత్రం చూపడం లేదు. డోజర్ తో గానీ, జెసిబి తో గాని రెండు గంటలు మాత్రమే పనిచేస్తే దారి సమస్య పరిష్కారం అవుతుందని కాలనీవాసులు అంటున్నారు. పక్కా గృహాలు త్వరగా నిర్మించుకోకపోతే రద్దయిపోతాయని పదేపదే చెబుతున్న అధికారులు కాలనీ నిర్మాణాల కోసం ఈ దారిలో ముడి సరుకులు తెచ్చేందుకు వాహనాల రాకపోకల సౌలభ్యం చేయలేకపోతున్నారని కాలనీవాసులు నిట్టూర్చుతున్నారు. ఈ సమస్య స్థానిక అధికారులు నెలల తరబడి పరిష్కారం చేయలేకపోతున్నారని, ఉన్నతాధికారులైన చొరవ తీసుకొని ఈ దారిలో మరమ్మత్తులైనా చేపడితే వాహన రాకపోకలకు సౌలభ్యం ఏర్పడుతుందని కాలనీవాసులు కోరుచున్నారు

గవర్నమెంట్ ఆసుపత్రి వెనకాల కాలనీకి వెళ్లే దారి దుస్థితి

ప్రభుత్వాలకు పట్టని ఆయుర్వేద వైద్యం..!

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

అన్ని రకాల వ్యాధులను నివారించేందుకు ఆయుర్వేద వైద్యం అభివృద్ధికి దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉండే ఏ ప్రభుత్వాలు కూడా పట్టించుకోవడం లేదు. కేవలం ప్రకటనలు మాత్రం ఇస్తుంటారు. ఆయుర్వేద వైద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చేస్తూ వస్తున్న విజ్ఞప్తులు చెవిటివాని ముందు శంఖం ఊదిన చందంగా మారుతోంది. ఆయుర్వేద పరిశోధనశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరముందని అయుర్వేద వైద్యులు చేస్తున్న విజ్ఞప్తులు కూడా రాష్ట్ర కే ంద్ర ప్రభుత్వాలు పరిశీలనలోకి తీసుకోవడం లేదు. ఎవరూ అవునన్నా కాదన్నా ఆయుర్వేద వైద్యంకు తగిన కృషి జరగడం లేదన్న మాట మాత్రం వాస్తవం.. ఆయుర్వేద వైద్య పరిశోధనాశాలలు ఏర్పాటు వల్ల ఆయుర్వేద వైద్యాన్ని అభివృద్ధి చేయడంతో పాటు వ్యాప్తి చేయవచ్చన్నది ఆయుర్వేద వైద్యుల ఆలోచన. అన్ని రకాల వ్యాధులను ఆయుర్వేద వైద్యం ద్వారా నయం చేసే ందుకు వీలున్నదని, సరైన ప్రోత్సాహం లేక రాష్ట్రంలో ఎందరో ఆయుర్వేద వైద్యులు తమ కుటుంబ పోషణకే పరిమితమవ్వక తప్పని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నేటికి గ్రామీణ ప్రాంతాల్లో కామెర్లు, గడ్డలు, పక్షవాతం తదితర ఎన్నో రకాల వ్యాధులకు అల్లోపతి వైద్యం కంటే ఆయుర్వేద వైద్యంకే ప్రజలు ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తించాలని కూడా ఆయుర్వేద వైద్యుల వాదన. మొత్తానికి ఆయుర్వేద వైద్యానికి ప్రభుత్వాల నుండి సరైన ప్రోత్సాహం లేనందున ఆయుర్వేద పరిశోధన వెనుకబడిపోతుందంటున్నారు. ప్రభుత్వాల ప్రోత్సాహం ఉంటే ప్రపంచంలో క్లిష్టమైన వ్యాధిగా ఉన్న ఎయిడ్స్ వంటి రోగాలకు కూడా చికిత్సా విధానాలు తెలుసుకునేందుకు వీలవుతుందంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆయుర్వేద వార్డులను అన్ని వసతులతో ఆధునిక సౌకర్యాల కల్పించి ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని కూడా వీరు గుర్తు చేస్తున్నారు. కేవలం ప్రభుత్వాల నుండి సరైన ప్రోత్సాహం ఆయుర్వేద వైద్యానికి లేనందునే ఆయుర్వేద వైద్య పరిశోధన వెనుకబడిపోతుందంటున్నారు. ప్రభుత్వాల ప్రోత్సాహం ఉండి ఉంటే ప్రపంచంలోనే క్లిష్టమైన ఎన్నో రకాల వ్యాధులకు చికిత్సా విధానాలు తెలుసుకునేందుకు వీలై ఉండేదన్నది కూడా వీరి వాదన. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆయుర్వేద వైద్యానికి ప్రత్యేక వసతులు కల్పించడం ద్వారా ఆయుర్వేద వైద్యం ప్రాధాన్యత మరింతగా ప్రాచుర్యంలోకి తీసుకొచ్చే ందుకు వీలవుతుందంటున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఇతరత్రా ఆరోగ్య కేంద్రాల్లో తప్పనిసరిగా ఆయుర్వేద వార్డును నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు గైకొనేందుకు ప్రజాప్రతినిధులైనా ప్రత్యేక కృషి చేయాల్సిన అవసరం కనిపిస్తుంది. ఇందువల్ల ఆయా ప్రాంతాలకే పరిమితమవుతున్న ఆయుర్వేద వైద్యం అందరికి ఉపయోగపడుతుంది అనడంలో సందేహం లేదు. అంతేకాక ఆయుర్వేద వైద్యులకు జీవనోపాధి పెరగడంతో పాటు ఆయుర్వేద వైద్యం అభివృద్ధి చెందేందుకు వీలవుతుంది. ఆయుర్వేద వైద్యంకు నేడు అత్యంత ప్రాచుర్యంలో ఉన్న అల్లోపతి వైద్యంకు తేడా ఉందంటున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు..ఎన్నో రోగాలను అల్లోపతి వైద్యం నయం చేస్తున్నప్పటికి అల్లోపతి వైద్యంలో కొన్ని రోగాలు నయం చేసినా తిరిగి ఆ రోగం వచ్చే అవకాశ ముందంటుందన్నారు. ఆయుర్వేద వైద్యంలో నయమైన రోగం తిరిగి వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయంటున్నారు. ఆయుర్వేద వైద్యం వాతం, పైత్యం, శ్లేష్మం అనే త్రిదోశ సిద్దాంతంపై ఆధారపడి పనిచేస్తుందని, ఆయుర్వేదంలో కాయకల్ప చికిత్స ద్వారా రోగిని పరిపూర్ణ ఆరోగ్యవంతుడిని చేయవచ్చని తెలుపుతున్నారు. పురాతన కాలం నుండి ప్రజాదరణ ఉన్నందునే నేటికి ఆయుర్వేద వైద్యం కొనసాగేందుకు కారణమంటున్నారు. ఆయుర్వేదంలో ప్రాచీనం నుంచి తాళపత్ర గ్రంథాల్లో మహత్తరమైన ఔషధాలను మన పూర్వీకులు అందించి ఉన్నట్టు తెలుపుతున్నారు. అన్నమయ్య జిల్లాలోని అటవీ పరిధిలో ఔషధ మూలికలు ఎక్కువగా ఉన్నందున ఇక్కడ ఆయుర్వేద పరిశోధనశాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందంటున్నారు. ఈ ప్రాంత అడవుల్లో అటవీశాఖ అధికారులు, ఇతర స్వచ్ఛంద సంస్థలు జరిపిన సర్వేల్లో ఎన్నో రోగాలను నయం చేసే ఔషధ మొక్కలు విరివిగా లభించనున్నాయి. ఔషధ మూలికలు విరివిగా లభించే ఈ అటవీ ప్రాంత పరిధిలో ఆయుర్వేద పరిశోధనాశాలను ఏర్పాటు చేసే ందుకు అవసరమైన నిధులు సమకూర్చవలసి ఉంది. ఇందుకోసం స్థానిక ప్రజాప్రతినిధులు తగు విధంగా చర్యలు గైకొనాలని ఆయుర్వేద వైద్యులు కోరుతున్నారు. ఎన్నో రోగాలను నయం చేస్తున్న ఆయుర్వేద వైద్యం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

కడప రేణిగుంట
జాతీయ రహదారి అభివృద్ధికి రు.58 కోట్లు

టెండర్లు పూర్తి త్వరలో పనులు ప్రారంభం

సెన్సిటివ్ జోన్ అనుమతులు ఇంకా రాలేదు

రాజంపేట, ఆగస్టు18 ప్రభాతవార్త

కడప రేణిగుంట ప్రస్తుత జాతీయ రహదారి అభివృద్ధికి జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. 2254 కోట్ల వ్యయంతో నూతనంగా చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ ఎక్స్రెస్ హైవే నిర్మాణం మరింత జాప్యం కానుండడం, ఎకో సెన్సిటివ్ జోన్ అనుమతులు అధికారికంగా రావడంలో ఆలస్యం కావడం అనుమతులు అధికారికంగా వచ్చిన తర్వాత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి పూర్తయ్యలోపు కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాలు పట్టే అవకాశం వుంది.అంతవరకు రోడ్డు పూర్తిగా దెబ్బతింటే జాతీయ రహదారిపై ఇబ్బందులు తప్పవని నిర్ణయానికి వచ్చింది.వాహనదారులు ఇబ్బంది పడకుండా తాజాగా 58 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఎన్ హెచ్ ఏ ఐ టెండర్లు పిలిచింది. తమిళనాడుకు చెందిన కాంట్రాక్టర్ తక్కువ అంచనాకు టెండర్లను కైవసం చేసుకున్నారు. ఈ నిధులతో బాగా దెబ్బతిన్న చోటా రోడ్డును అభివృద్ధి చేయనున్నారు.142 కిలోమీటర్ల పొడవున్న ఈ రోడ్డులో సుమారు 75 కిలోమీటర్ల రోడ్డును రెన్యువల్ చేయనున్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. త్వరలోనే పనులు నిర్మాణ సంస్థ ప్రారంభిస్తుందని ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ వార్తకు తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్రెస్ హైవే నిర్మాణానికి సంబంధించి ఇంకా సెన్సిటివ్ జోన్ కు సంబంధించిన అనుమతులు ఇంకా రాలేదని ఆయన స్పష్టం చేశారు.

రాజంపేట వద్ద కడప రేణిగుంట జాతీయ రహదారి

సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోవాలి

వీరపునాయునిపల్లి, ఆగస్టు 18; ప్రభతవార్త:

మండలంలోని గడమారపల్లె సహకార సంఘ చైర్మన్ గా కోమటి గ్రామానికి చెందిన రామిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి సోమవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు అలాగే సభ్యులుగా ఎర్రమల రామలక్ష్మి రెడ్డి, సింగం రామకృష్ణారెడ్డి లో ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్టా నరసింహారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలను రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు అదేవిధంగా సర్వరాయ సాగర్ నుంచి త్వరలోనే సాగునీరు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ సభ్యులను ఆయన అభినందించారు అనంతరం చైర్మన్ సభ్యులు మాట్లాడుతూ తమకి అవకాశం కల్పించిన కమలాపురం ఇన్చార్జ్ కొత్త నరసింహారెడ్డికి కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య గారికి ధన్యవాదాలు తెలిపారు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అసోసియేషన్ అధ్యక్షులుగా అందగాడు

లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 18, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా సౌండ్ సిస్టం డీజే ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఫక్రుద్దీన్ అందగాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జరిగింది ఆదివారం రాయచోటి sr కళ్యాణమండపంలో జరిగిన డిజె సౌండ్ సిస్టం హోటల్స్ అందరూ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి మండలానికి చెందిన పక్రుద్దీన్ అందగాడిని జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు ఈ సందర్భంగా అందగాడు మాట్లాడుతూ పండుగలకు పెండ్లిన్లు శుభకార్యాలకు వినాయక చవితి తిరుణాలలో వంటి కార్యక్రమాలకు డిజె సౌండ్ సిస్టం పెట్టుకొని ఆనందంగా పండగలు జరుపుకుంటున్నారన్నారు సౌండ్ సిస్టం పెట్టుకొని జరుపుకుంటున్న ఓనర్లకు ఎటువంటి సమస్య వచ్చిన ముందుండి పోరాడుతాన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సౌండ్ సిస్టం ఓనర్లు తదితరులు పాల్గొన్నారు

కార్పొరేషన్ ఛైర్మన్‌గా చంద్రశేఖర్

కలికిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త:

రాష్ట్ర జంగం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా వాసనూరి చంద్రశేఖర్ సోమవారం ఉదయం 12 గంటలకు బీసీ సంక్షేమ భవన్, గొల్లపూడి విజయవాడ నందు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఉమాదేవి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఇందులో జంగం కుల పెద్దలు చప్పిడి గంగాధర్, రాంబాబు, బాలయ్య, అందెల రమణయ్య, శివ బాలయ్య, చిక్కా అశోక్, సల్లయ్య,చిన్న రెడ్డయ్య, సాంబయ్య, రెడ్డి రాజయ్య, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ మాట్లాడుతూ జంగమ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని జంగములకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసి పార్టీ అభ్యున్నతికి మరియు జంగం సంక్షేమ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే తనకు పదవి రావడానికి సహకరించిన పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డికి, సీఎం చంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆసుపత్రిని సందర్శించిన కమిటీ సభ్యుడు

కలికిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త:

కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆసుపత్రి కమిటీ సభ్యుడు డా.వెంకట రమణారెడ్డి సోమవారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు సందర్శించారు. ఆసుపత్రి వైద్యాధికారి డా.వై.పవన్‌కుమార్‌తో కలిసి ఆసుపత్రికి వచ్చే రోగులకు అంకిత భావంతో సేవలు చేయాలని సాదరంగా మసలుకోవాలని సిబ్బందికి సూచించారు. పాత భవనం మరమ్మతులో ఉండడం వల్ల తాత్కాలికంగా కొత్త భవనంలో మాత శిశువైద్య సేవలు, ఎక్స్‌రే, ల్యాబ్ సేవలతో పాటు ఓపీ సేవలు, వార్డు ఏర్పాటు చేయడం జరిగిందని కొద్ది రోజులు సహకరించాల్సిందిగా తెలిపారు. హార్ట్ ఎటాక్‌కు సంబంధించిన రూ.40వేలు విలువైన టెనెక్టప్లేస్ ఇంజెక్షను అందుబాటులో ఉందని గుండె నొప్పి వచ్చినప్పుడు ఈసీజీ తీసుకొని అవసరమైతే వైద్యులు ఆ ఇంజెక్షన్ ఇస్తారని ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.వై.పవన్‌కుమార్, డా.ఉదయ్ కిరణ్, డా.ఆశాలత, డా.శశికుమార్ రాజు, డా.అన్వేష్, డా.సిమ్రన్, ఇన్‌ఛార్జి హెడ్ సిస్టర్ వనజ, రేడియోగ్రాఫర్ వెంకటరమణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ విడుదల కావాలని తిరుమలకు పాదయాత్ర

పీలేరు , ఆగస్టు 18 ప్రభాతవార్త:

పీలేరు మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పీలేరు నుంచి తిరుమల కి బయలుదేరారు. అక్రమ లిక్కర్ కేసులో అరెస్ట్ అయి జైల్లో ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరె డ్డి వెంకట మిథున్ రెడ్డి విడుదల కావాలని కోరుతూ పీలేరు నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ కల్గిన పెద్దిరెడ్డి కుటుంబంపై అక్రమ కేసులు బనాయించడం, వేధించడం రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగమేనని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి వైఎస్సార్సీపీలో అత్యంత కీలకంగా ఉన్న మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను, ప్రముఖ నాయకుల పై అక్రమ కేసులు పెట్టి వేధించడం తగవన్నారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదని. ఈ రోజు మీది.. రేపు మా ప్రభుత్వం వస్తుందని.. అప్పుడు వడ్డీతోసహా చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైఎస్సార్సిపీ బయపడే ప్రసక్తే లేదని. ప్రజల పక్షాన పోరాటం విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి హరీష్ రెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖరెడ్డి.. పార్టీ మండల కన్వీనర్ చందు జగన్మోహన్ రెడ్డి. శివప్రసాద్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి. చక్రధర్, హేమంత్ రెడ్డి ,బాను ప్రకాష్ రెడ్డి, మహిత, హరిత, మల్లీశ్వరి, షానబాజ్బేగం, రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, శారద. షాకీర్, దావూద్, కాలనీ చిన్న, వినోద్ గౌడ్, అబీద్, చంద్రారెడ్డి, లోకనాచరెడ్డి, భువనేశ్వరెడ్డి, ఎన్.వి. చలపతి. పి. ద్వారకనాథరెడ్డి, రమేష్ రెడ్డి ,ప్రసాద్ రెడ్డి, విక్టరీ వెంకటరమణారెడ్డి, మునీర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రవికుమార్ రెడ్డి

మదనపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త,

మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు గా గుడి బండ రవికుమార్ రెడ్డి ని నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సోమవారం సాయంత్రం స్థానిక బెంగుళూరు రోడ్డు నందు గల రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయం లో అత్యవసర కమిటీ సమావేశం ..ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.. . ఈ సమావేశం లో గతం లో అధ్యక్షులు గా కొనసాగిన డాక్టర్ ద్వారక నాథ్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో అ అంశం పైన రెడ్డి సంక్షేమ సంఘం సమావేశంలో చర్చించి ఆయన రాజీనామా ను ఆమోదించారు. ఆస్థానం లో ..నూతన అధ్యక్షులు గా గుడి బండ రవికుమార్ రెడ్డి ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారి వై.గిరిధర్ రెడ్డి, సంఘం కోఆర్డినేటర్ గా ఎన్. సాంబశివా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జు సాంబ శివా రెడ్డి, జాయింట్ సెక్రటరీ రీ సుధాకర్ రెడ్డి, కమిటీ మెంబెర్స్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, జయ చంద్ర రెడ్డి,రామలింగారెడ్డి, రంగా రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, అడ్వకేట్ శేషారెడ్డి, ్రనాగేశ్వర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన సభ్యులు వి.జనార్దన్ రెడ్డి, జి.కోదండరామిరెడ్డి,బి.రామకృష్ణారెడ్డి, నాగ సుబ్బారెడ్డి,ద్వారకనాథ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శేషాద్రి రెడ్డి,ఎం.సుబ్రహ్మణ్యం రెడ్డి, న్లి ఆర్మీ మల్లికార్జున రెడ్డినాగార్జున రెడ్డి ఎస్.మాధవరెడ్డి, రామలింగారెడ్డి,నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు గుడిబండ రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరి సహకారం తో అడ్డంకులను అదిగమించి అభివృద్ధి పథం లో కొనసాగుతుందని ఆకాంక్షించారు. అలాగే కొత్తగా ఎన్నికైన సభ్యులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం పురోభివృద్ధికి సభ్యులందరితో సమన్వయం చేసుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

కలికిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త:

ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పథకం కింద పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కదిరాయ చెరువు గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ కె.లక్ష్మి ప్రసన్న, కె.కమల్‌నాథ్, పంచాయతీ సెక్రటరీ ఆర్.ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో బంగారు కుటుంబాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బీటెక్ 2వ ఏడాది చదువుతున్న ఎన్.పవన్‌కుమార్‌కు రూ.66వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఇందులో సర్పంచ్ భర్త కమల్‌నాథ్ రూ.10వేలు, తొగట వీర క్షత్రియ సంఘం ఉపాధ్యక్షులు రామిశెట్టి రత్నమయ్య రూ.20వేలు, జక్కల శ్రీనివాసులు రూ.20 వేలు, డిస్టిక్ సర్వేయర్ రామిశెట్టి వెంకటరత్నం రూ.16వేలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ విశ్వనాథ్‌శెట్టి, స్కూలు కమిటీ ఛైర్మన్ జోగేంద్ర, వైస్ సర్పంచ్ గోపాల్ నాయుడు, మల్లికార్జున, రమణ, రెడ్డప్ప, కృష్ణ, శివకుమార్, రాజశేఖర్, రెడ్డప్ప, కృష్ణ, చెన్నరాయుడు,లు పాల్గొన్నారు. కదిరాయచెరువు గ్రామ పంచాయతీలో పి4 పథకం కింద ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే వారికి కూడా సహాయం అందిస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

కురబలకోట ఆగస్టు 18 ప్రభాతవార్త

కురబలకోట మండలం ముదివేడు వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి చెందాడు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో నైట్ డ్యూటీ చేస్తున్న ఈశ్వర్ నాయక్ ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఎదురుగా వస్తున్న కంటైనర్ ఢీకొనడంతో హోంగార్డ్ ఈశ్వర్ నాయక్ అక్కడకక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ సందర్శించారు మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు కేసు దర్యాప్ చేస్తున్నట్లు ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు.

రైతు నేస్తం రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

సింగిల్ విండో ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి

పులివెందుల, ఆగస్ట్ 18, ప్రభాత వార్త:

రైతు నేస్తం కింద మంజూరు అయ్యే రుణాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అని యర్రబెల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం బ్యాంక్ అధ్యక్షుడు చంటిమరెడ్డి ఈశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం సహకార పరపతి సంఘం కార్యాలయంలో నల్లపురెడ్డి పల్లి గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వర రావు అనే రైతుకు రైతు నేస్తం పథకం కింద మంజూరు అయిన దీర్ఘకాలిక రుణం 17 లక్షల రూపాయల చెక్ ను ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్ పెద్ద ఓబుల రెడ్డి, జి. అజార్ బాబు,సి ఈ ఓ గంగరాజు, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతి ర్యాలీని విజయవంతం చేయాలి

పులివెందుల, ఆగస్ట్ 18, ప్రభాత వార్త:

పులివెందుల పట్టణంలో మంగళవారం ఉదయం 9:30 గంటలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని మానవతా సంఘం నాయకులు దేవిరెడ్డి కొండారెడ్డి పిలుపు నిచ్చారు . మానవత సేవా సంస్థ పులివెందుల శాఖ మానవతా శాంతి వారోత్సవాల సందర్భంగా ప్రపంచ శాంతి కొరకు గాంధీ విగ్రహం నుండి పూలంగల వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు కావున ఈ కార్యక్రమములో మానవత సభ్యులు, సేవా సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని ఆయన కోరారు.

ప్రజల సమస్యలను పరిష్కరించాలి

దువ్వూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:

15 గ్రామ సచివాలయాల పరిధిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని వాటిపై నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఏవైనా క్షేత్రస్థాయిలో పరిష్కారం కాకపోతే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సుబ్రహ్మణ్యం, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు పోలీసులు కౌన్సిలింగ్

మదనపల్లె క్రైమ్, ఆగస్టు 18 ప్రభాతవార్త.

సినీ హీరో, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులకు సోమవారం ఒకటో పట్టణ పోలీసులు కౌన్సిలింగ్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో మదనపల్లె లోని జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు నిరసన తెలిపేందుకు ప్రయత్నించారు. ఎన్టీఆర్ సర్కిల్ లో నిరసన తెలిపేందుకు వెళుతుండగా సమాచారం అందుకున్న ఒకటో పట్టణ పోలీసులు వారిని స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా నిరసనలు తెలపడం, ధర్నాలు చేయడం, ర్యాలీ లు నిర్వహించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఎక్కడో జరిగిన ఓ సంఘటన ను తీసుకొని ఇలా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా నిరసన లు చేపట్టడం తగదన్నారు. ఈ విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి స్పందించారని ఇంతటితో ఈ విషయాన్ని వదిలేయాలని ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు ఎస్ఐ శివకుమార్ రెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

దువ్వూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీసులు, రెవెన్యూ సహకారంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అటువంటి పద్ధతులు మానుకోవాలని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఇడమడక గ్రామం వద్ద జాతీయ రహదారి అలాగే కేసికాలువ ప్రక్కన వైసీపీ కార్యకర్త శ్రీకాంత్ డాబాను అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా కూల్చి వేసిన డాబాను ఆయన పరిశీలించి శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25సంవత్సరాల నుండి రేకుల షెడ్డు వేసుకొని డాబా పెట్టుకొని జీవనోపాధి పొందుతున్నాడని అటువంటి శ్రీకాంత్ కు చెందిన డాబా నేషనల్, కేసి కాలువ అధికారులకు అడ్డు రాలేదని కేవలం టీడీపీ నాయకులకు అడ్డు వచ్చిందని కూల్చివేసారని, ప్రస్తుతం రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని అన్నారు. హైకోర్టులో శ్రీకాంత్ పిటిషన్ వేశారని సోమవారం స్టే వస్తుందనే ఉద్దేశంతోనే 14వ తేదీ నోటీసులు జారీ చేసి సమయం ఇవ్వకుండా సోమవారం తెల్లవారుజామున కూల్చివేయడం దారుణం అన్నారు. కడుపు కొట్టే రాజకీయం చేయరాదని హైవేకు కనీసం 60 అడుగుల దూరంలో ఈ డాబా ఉందన్నారు. కేవలం వైకాపా కార్యకర్త అయినందువల్లనే ఇలా చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా కేసి కాలువ, జాతీయ రహదారి ప్రక్కన ఉండటం వల్లనే అధికారులు కూల్చి వేషాం అంటున్నారని, అలాంటి డాబాలు, కట్టడాలు మైదుకూరు నియోజకవర్గంలో ఎన్నో చోట్ల ఉన్నాయని వాటి జోలికి ఎందుకు వెళ్లడం లేదని అన్నారు. కేవలం వైకాపా నాయకుల పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దీని పైన చట్ట ప్రకారం న్యాయ పోరాటం చేస్తామని, బాధిత శ్రీకాంత్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితుడు శ్రీకాంత్, ఎంపిపి కానాల జయచంద్ర రెడ్డి, మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

వేంపల్లె ఆగష్టు 18 :(ప్రభాత వార్త)

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అన్నారు. సోమవారం వేంపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో ఉచిత బస్సు సౌకర్యం పై మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం వేంపల్లి నుంచి ప్రొద్దుటూరు కు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఆయన ప్రయాణించారు. బస్సు లోని మహిళా ప్రయాణికులను ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేంపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడంతో రాష్ట్రంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారని జనసేన నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు.

ప్రతిష్టా మహోత్సవంలో నల్లేరు విశ్వనాధ రెడ్డి

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త:

శ్రీ అవధూత కాశీనాయన మండలం అమగంపల్లి గ్రామ పంచాయతీ రామచంద్రాపురం గ్రామములో ప్రతిష్టించబడిన శ్రీ మహాగణపతి, శ్రీ సీతా, లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీ రామచంద్రస్వామి శిలా ధ్వజ, శిఖర కలశ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాధ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాసునూరి చంద్రశేఖర్ బాధ్యతలు

పీలేరు ఆగస్టు 18 ప్రభాతవార్త:

రాష్ట్ర జంగమ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా వాసునూరి చంద్రశేఖర్ సోమవారం ఉదయం 12 గంటలకి బీసీ సంక్షేమ భవన్, గొల్లపూడి, విజయవాడ నందు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఉమాదేవి సమక్షంలో బాధ్యతలు స్వీకరించడమైనది. ఇందులో జంగమ కుల పెద్దలు చప్పిడి గంగాధర్, రాంబాబు,సంకు బాలయ్య, అందెల రమణయ్య, శివబాలయ్య చిక్కా అశోక్, సల్లయ్య, చిన్నారెడ్డయ్య, సాంబయ్య, రెడ్డిరాజయ్య మరియు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మాట్లాడుతూ జంగమ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని జంగములకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసి పార్టీ అభ్యున్నతికి మరియు జంగమ సంక్షేమ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే తనకి పదవిని రావడానికి సహకరించిన పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిషన్ కుమార్ రెడ్డికి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మరియు యువ నాయకుడు మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

కె.ఎస్.ఆర్.ఎం. ఇంజినీరింగ్ కళాశాల - ప్రూడెంట్ స్మార్ట్ సొల్యూషన్స్ మధ్య అవగాహన ఒప్పందం

కడప: ఆగస్టు 18 ప్రభాతవార్త.

వైఎస్సార్ జిల్లా కడపలోని కె.ఎస్.ఆర్.ఎం. ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్) మరియు ప్రూడెంట్ స్మార్ట్ సొల్యూషన్స్ సంస్థల మధ్య శనివారం ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. వ్యవసాయ రంగంలో ప్రాజెక్టులు, పరిశోధనలు, ఇంటర్న్‌షిప్‌లు, శిక్షణ కార్యక్రమాల రూపకల్పనలో ఈ ఒప్పందం కీలకపాత్ర పోషించనుంది.ఈ లీగ్ ద్వారా ప్రూడెంట్ స్మార్ట్ సొల్యూషన్స్ విద్యార్థులకు ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పించడమే కాకుండా, వ్యవసాయ ప్రాజెక్టుల అమలు కోసం సహకారం, మార్గదర్శకత్వం కూడా అందించనుంది. ప్రాజెక్టుల అమలు పద్ధతి, నాణ్యత ప్రమాణాలు, ఖర్చులు వంటి అంశాలు దశలవారీగా తుది నిర్ణయం తీసుకోబడతాయి.కె.ఎస్.ఆర్.ఎం. కళాశాల విద్యార్థి బృందాలకు విభాగ మెంటర్లను కేటాయించి, నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రోత్సహించనుంది. అదేవిధంగా విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయనున్నారు.ఈ ఒప్పందం ఆగస్టు 6, 2025 నుంచి అమలులోకి రానుంది తెలిపారు .ఈ కార్యక్రమం లో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్, కాలేజ్ ఎంఓయూ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. గిరిధర్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం. వెంకట నారాయణ , ఐ క్యూ ఏ సీ డీన్ డాక్టర్ విజయ కిషోర్ పాల్గొన్నారు.

రెడ్డీస్ అసోసియేషన్ సామాజిక సేవలు అభినందనీయం

కడప కార్పొరేషన్ ఆగస్టు 18 ప్రభాతవార్త:

రెడ్డీస్ అసోసియేషన్ సంఘం సభ్యులు నల్ల గొండు గంగి రెడ్డి కువైట్ లో అనారోగ్యంతో మరణించడంతో.. వారి కుటుంబ సభ్యులకు రెడ్డి అసోసియేషన్ సభ్యులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ వెల్లడించారు. టి. సుండుపల్లె మండలానికి చెందిన నాలుగు నెలల పసి పా

తిరుమల పాదయాత్రకు సంఘీభావం

పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :

రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డికి బెయిల్ రావాలంటూ వైఎస్ఆర్ పార్టీకి చెందిన పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిలు సోమవారం చేపట్టిన పాదయాత్రకు మదనపల్లె నియోజకవర్గానికి చెందిన సర్పంచ్ మహేష్, నాగరాజరెడ్డి, మిద్దింటి కిశోర్‌లు సంఘీభావం తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ కక్షతో ఎంపి మిథున్‌రెడ్డిని కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయించిందన్నారు. ఎలాంటి అధారాలు లేకుండా లిక్కర్ పేరుతో ఎంపిని అరెస్టు చేయించడం భావ్యం కాదన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అరాచకాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. మిథున్‌రెడ్డి జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని వారు తెలిపారు. పాదయాత్ర సందర్భంగా పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవాలి

రాజంపేట, ఆగస్టు18 ప్రభాతవార్త

వాహన మిత్ర అమలుచేసి ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవాలని ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఆగస్టు 20 రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పాత బస్టాండ్ లో ఆటో డ్రైవర్లతో చర్చించారు. ప్రమాదాల నివారణ పేరుతో 7 సంవత్సరాలు జైలు శిక్ష, 10 లక్షల జరిమానా విధిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన నూతన మోటారు యాక్ట్ చట్టంను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు, మోటారు కార్మికులకు 15 వేల రూపాయలు అందించే వాహన మిత్ర పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.భారీగా జరిమానాలు పెంచే జి.వొ. నెం.21, 31ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆటో, మోటారు వాహనాలపై ఉన్న పాత పోలీసు రవాణా ఇచలానాలు రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ నాయకులు సురేష్ నాయుడు, నాయక్,కొండయ్య.ఆకాష్ ,హరి,నరసింహ,మహమ్మద్ ,తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

బద్వేల్ అర్బన్, ఆగస్టు 18, ప్రభాతవార్త

బద్వేల్‌కు చెందిన కుసాగర్ హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ ఎక్స్ రోడ్ కళాభారతి సిటికల్చర్ హాల్ నందు జరిగిన ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో బద్వేల్‌కు చెందిన సాగర్ గౌరవ డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఆయనను ఇంటర్నేషనల్ స్వాభిమాన్ మరాఠా మహా సంఘ్ అంతర్జాతీయ అధ్యక్షులు, అఖిల భారతీయ మరాఠా పరిషత్ జాతీయ అధ్యక్షులు ప్రముఖ మరాఠా సమాజ సేవకులు స్వరాజ్య భూషణ్, మరాఠా రత్న ఎం. కే. బీఎన్ఆర్ సాగర్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వివిధ రంగాలలో సేవలందించిన ప్రతిభావంతులకు వివిధ జాతీయ రాష్ట్రీయ అవార్డులు పొందిన వారికి చైర్మన్ చక్రవర్తి ఘనంగా సత్కరించారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలి

బద్వేలు అర్బన్, ఆగస్టు 18(ప్రభాత వార్త):

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులను రీ వెరిఫికేషన్ పేరుతో పింఛన్లు తొలగించాలనుకోవడం అన్యాయం అని వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ఓబులేసు అన్నారు. ఈ మేరకు బద్వేల్ మండలం ఎంపిడిఓకు, అలాగే గోపవరం డిప్యూటీ ఎంపిడిఓకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత ఉన్న వికలాంగులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. తొలగించిన వికలాంగుల పెన్షన్లను అర్హులు కలిగిన వారందరికీ న్యాయం చేయాలని తెలిపారు. నోటీసులు అందిన ప్రతి ఒక్కరికి సమాచారాన్ని అందించి వారిని సకాలంలో మెడికల్ చెకప్‌కు పంపించే ఏర్పాట్లు కు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందించిన వారిలో ఏరియా అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, పట్టణ అధ్యక్షులు చింతకుంట రఫీ పాల్గొన్నారు.

పనులకు బిల్లులు మంజూరు చేయండి

మున్సిపల్ కమిషనర్‌కు మొరపెట్టుకున్న కాంట్రాక్టర్లు

ప్రొద్దుటూరు ఆగస్టు 18 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలో చేసిన పనులకు 20 నెలలుగా బిల్లులు మంజూరు చేయలేదని సిఎఫ్ఎంఎస్‌లో అప్లోడ్ చేసిన బిల్లులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చెప్తానా చిత్తా రవి చంద్రారెడ్డికి స్థానిక మున్సిపల్ కాంట్రాక్టర్లు మొరపెట్టుకున్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. గానూ బిల్లులు మంజూరు చేయాలని మున్సిపల్ కాంట్రాక్టర్లు కోరారు. ఆనంతరం మాట్లాడుతూ గతంలో తాము మున్సిపాలిటీ తరపున పట్టణంలో చేసిన అభివృద్ధి పనులకు గానూ ఎంఈ, డి ఈ, ఏఈ ల ద్వారా బిల్స్ పంపి, మార్చి 2025లోగా ఆన్లైన్‌లో కూడా సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సిఎఫ్ఎంఎస్)కు పంపామని వివరించారు. కానీ సంవత్సరం మారిన కారణంగా బిల్లులు వెనక్కు వచ్చాయని నిధి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ప్రభుత్వ జీవో వచ్చిన నేపథ్యంలో 5 నెలల నుంచి బిల్లులు అప్లోడ్ చేయడం లేదని, సిడిఎంఏ వారు గత ప్రభుత్వంలో చేసిన పనులపై విచారణకు ఆదేశించారని వివరించారు. కాగా సిడిఎంఏ నుండి ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి సంబంధించి 95 ఫైల్స్ మాత్రమే క్లియర్ అయ్యాయని, మిగిలినవి కాలేదని తెలిపారన్నారు. 20 నెలల క్రితం చేసిన పనులకు కూడా బిల్లులు మంజూరు కాకపోతే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. బిల్లులు మంజూరు కాకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని తెలిపారు. త్వరితగతిన బిల్లులు మంజూరు చేయాలని లేని పక్షంలో తాము త్వరలోనే మున్సిపాలిటీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టర్లు బంగారు బాబు రెడ్డి, మోడెం సందీప్, శ్రీనివాసులు, కృష్ణార్జునరెడ్డి, నిజామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

రామసముద్రం ఆగస్టు18 ప్రభాతవార్త

మండలం మినికి గ్రామ పంచాయతీ మినికి గ్రామంలో సర్పంచ్ జమున సుబ్బారెడ్డి, శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రఘు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కీళ్ళ నొప్పులు, గుండెకు సంబందించిన వ్యాధులకు, కిడ్నీ సమస్యలు కలిగిన వారికి మహిళలు పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి డాక్టర్ రఘు,మహిళా డాక్టర్ లు పలు రకాల పరీక్షలు నిర్వహించారు. టిపిలు వంద మంది హాజరైనారు. డాక్టర్ రఘు మాట్లాడు తూ ఆపరేషన్ అవసరమున్న 20 మందిని తిరుపతి ఆసుపత్రి కి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. సర్పంచ్ జమున, సుబ్బారెడ్డి, డాక్టర్ రఘు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సెక్స్ పథకాలు. సూపర్ హిట్

పెద్దమండెం ఆగస్టు 18 ప్రభాతవార్త

కూటమి పాలనలో అభివృద్ధికి అడ్డులేదని సంక్షేమానికి తిరుగు లేదని మండల తెలుగుదేశం యువ నాయకుడు బీటక్ సుమన్ అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందడంతో వారి ఆనందానికి అవధులు లేవని కొనియాడారు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తల్లికి వందనం ఉచిత గ్యాస్ సిలిండర్లు అన్నదాత సుఖీభవ శ్రీ శక్తి పథకం ఉచిత బస్సు ప్రయాణం అన్నా క్యాంటీన్లు అమలు చేయడం జరిగిందన్నారు అభివృద్ధిని ఓర్చుకోలేని వైసిపి సైకోలు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనడం సిగ్గుచేటని అన్నారు ఇవేకాక అర్చకులకు చేనేత కార్మికులకు ఇమామ్లకు నాయి బ్రాహ్మణులకు యాత్రికులకు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పథకాలను ప్రజలకు చేరడంతో వైసీపీపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు అందుకే పులివెందుల ఒంటిమిట్ట లో జరిగిన ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని అన్నారు ఇప్పటికైనా ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన వైసిపి నాయకులకు కలిగే విధంగా దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇప్పటికైనా దుష్ప్రచారాలు మానుకోవాలని ఇతర పలికారు

పారిశుద్ధ్య కార్మికులకు ఆత్మీయ సన్మానం

మదనపల్లె క్రైమ్, ఆగస్టు 18 ప్రభాతవార్త.

మదనపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు ఆత్మీయ సన్మానం చేశారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి, ఏఆర్‌టి, డిఎస్‌టిసి, ఆర్ఎన్‌టిసిపి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కోటేశ్వరి కార్మికుల సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికులను సన్మానించాలనే ఆలోచన ఉద్యోగులకు రావటం అభినందనీయమన్నారు ఆర్ఎంవో డాక్టర్ సయ్యద్ సుకుర్ మాట్లాడుతూ అంటే హాస్పిటల్ అన్ని రకాలుగా వృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజుల, మెక్రోబయాలజీ ఇంచార్జి శైలజ, డాక్టర్ హుమాయూన్ బాషా, ల్యాబ్ ఇంచార్జి శ్రీనివాసులు, జయకుమార్, ప్రభాకర్, దీనదయాళ్, భారత్, ప్రభాకర్, పుల్లయ్య, రంజితం, దీప్తి, లీల, పురుషోత్తం, ఆరతి, సుబ్బారెడ్డి, గాయత్రి, నాగమణి, జ్ఞానతిలకం, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

టి. బి.లేని సమాజ నిర్మాణం లో విద్యార్థుల పాత్ర కీలకం

మదనపల్లె క్రైమ్, ఆగస్టు 18 ప్రభాతవార్త.

టి. బి. వ్యాధి లేని సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం అని మదనపల్లి టి. బి. యూనిట్ వైద్యులు శ్రీధర్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టి. బి. పర్యవేక్షకులు ప్రభాకర్ లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు టి. బి.ముక్త్ భారత్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం మదనపల్లి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎచ్.ఐ.వి, ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో టిబి యూనిట్ మదనపల్లి , ఆర్. ఆర్.ఎస్ సంయుక్తంగా టి. బి వ్యాధి (క్షయ) అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ టి. బి. వ్యాధి ఒక బాక్టీరియా ద్వారా వస్తుందనన్నారు. రెండు వారాలకు పైబడి దగ్గు, రోజు రాత్రి పూట జ్వరం రావడం, ఛాతి లో నొప్పి, గస, ఆయాసం, నీరసం, బరువు తగ్గడం, ఆకలి లేక పోవడం, గళ్ళలో రక్తం చక్కలు కనిపించడం వంటి లక్షణాలు ఉంటే టి. బి. వ్యాధి పరీక్షలు చేయించుకోవాలనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఆర్ఆర్ఎస్. ప్రాజెక్ట్ డైరెక్టర్ పురుషోత్తం, అధ్యాపక బృందం మదనపల్లి టి. బి. యూనిట్ సిబ్బంది శాంతి, వనజ కుమారి, సుశీల, తరుణ్, సునీత, శ్వేత, జనార్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

చెత్త పన్ను అవినీతి అక్రమాలపై విచారణ చేయించాలి

ఎడ్యుకేషన్ ఆగస్టు 18 ప్రభాతవార్త :

కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త పన్ను వసూలు పై విచారణ కమిటీ లో భాగంగా ఫీల్డ్ స్థాయి నుండి సాక్ష్యాలు సేకరించడం, జరిగింది మునిసిపల్ కార్యాలయం నందు కొందరు మునిసిపల్ అధికారులతో విచారణ లో భాగంగా,ఒక కమిటీ ఏర్పాటు చేయగా, అందులో మేనేజర్ కమిటీ లో వుండి, అధికార దుర్వినియోగం చేసి, కొన్ని సాక్ష్యాలు తారుమారు చేసి, తన వర్గం, తనకు అనుకూలమయినవారిని తప్పించారని జరుగుతున్న ప్రచారం పై విచారణ చేసి, సాక్ష్యలు తారు మారు విషయం లో పాల్గొన్న మునిసిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అంకన్న లు డిమాండ్ చేశారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన అవినీతిపై విచారణ చేయించాలని కోరుతూ సోమవారం కడప కలెక్టరేట్ నందు జరిగిన పబ్లిక్ డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకి వినతి పత్రం అందించారు.

సభలు, సమావేశాలకు అనుమతులు తప్పనిసరి

రామసముద్రం ఆగస్టు18 ప్రభాతవార్త

మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ పరిధిలో ర్యాలీలు, ధర్నాలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా 48 గంటలు ముందు పోలీసుల అనుమతి తీసుకోవాలని రామసముద్రం ఎస్సై రమేష్ బాబు సూచించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతుల పరిరక్షణ దృష్ట్యా ధర్నాలు, ర్యాలీలు, సభలు, ఇతర నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతులు పొందాలని స్పష్టం చేశారు.ఈసమావేశంలో ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

ముద్దనూరు.ఆగస్టు18. ప్రభాతవార్త;

మండల పరిధిలో వినాయక చవితి సందర్భంగా వినాయక ప్రతిమల మండపాల ఏర్పాటుకు పోలీసులు, విద్యుత్ శాఖ, వంటి పలు రకాల శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా మండపాల కమిటీ సభ్యులు తీసుకోవాలని సోమవారం సిఐ దస్తగిరి, ఎస్సై మైనుద్దీన్ తెలిపారు. పోలీస్ శాఖ నిబంధనల మేరకు వినాయక ప్రతిమ ఎన్ని అడుగులు, ఏ ప్రదేశంలో ఏర్పాటు చేస్తున్నారు, ఎప్పుడు నిమజ్జనం కార్యక్రమం చేపడతారు, ఏ రహదారిలో ఉత్సవం నిర్వహిస్తారు, ఎక్కడ నిమజ్జనం చేస్తారు వంటి పలు నిబంధనలతో, మండపాల ఏర్పార్టులో ఏటువంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు హామీ పత్రం సమర్పించాలని వివరించారు. నిబంధనం అతిక్రమించితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బుగ్గ వంక డ్యామ్ పరిశీలన

కడప కార్పొరేషన్ ఆగస్టు 18 ప్రభాతవార్త:

కడప నగరంలో గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీరు డ్యామ్‌లో వచ్చి చేరుతున్నాయి. సోమవారం బుగ్గ వంక డ్యామ్‌ను సంఘ సేవకులు, ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్ పరిశీలించారు. డ్యామ్ లోకి ఎన్ని క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నాయని ఆయన పరిశీలించారు. అనంతరం సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి కడపలో కురుస్తున్న వర్షాల కారణంగా బుగ్గ వంక డ్యాం వల్ల గత అనుభవాలను ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. కడపలో వర్షం పడితే బుగ్గ వంక పరివాహక ప్రాంత ప్రజలు ఆ నాటి చీకటి రోజులను జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని కడప వాసులు భయభ్రాంతులు అవుతున్నారని, అలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకూడదు అని ఆ దేవున్ని కోరుకుంటున్నట్లు చెప్పారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిశీలించాలి

ఓబులవారిపల్లి ఆగస్టు 18 ప్రభాతవార్త

ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం మార్గాలు చూపాలని తాసిల్దార్ యామిని రెడ్డి సూచించారు సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ మండల స్థాయి అధికారులను దేశించి ఆమె మాట్లాడుతూ రైతులకు సంబంధించి భూ సమస్యలు అలాగే రేషన్ కార్డులు మార్పు చేర్పులు ఇంటి స్థలాలు ముటేషన్ ఆన్లైన్లో తప్పు ఒప్పులు సరిదిద్దుకునేందుకు రైతుల నుంచి వచ్చిన. వ్యాధులను పరిశీలించి వారం రోజుల్లోపు వాటి పరిష్కారం మార్గాలు చూపాలని ఆమె తెలిపారు ముఖ్యంగా సర్వే కొలతలు పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరగా పరిశీలించాలన్నారు వీఆర్వోల వద్ద ఏ ఒక్క సమస్యల ద్వారా వచ్చిన వినతి పత్రాలకు పరిష్కారం మార్గాల చూపాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్. సిద్దేశ్వర రావు ఆర్ఐ మల్లికార్జునెడ్డి మండల సర్వేయర్ నాగలక్ష్మి వీఆర్వోలు అంబారక్ శ్రీనివాసులు శంకరయ్య మనోహర్ రాజు పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ కుంభకోణాలపై న్యాయ విచారణ చేయాలి

వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

పట్టణ పరిసర ప్రాంతాల్లో చోటుచేసుకొంటున్న భూకుంభకోణాలపై న్యాయ విచారణ చేపట్టాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని 6, 25వ వార్డుల్లో బాబు షూరిటి, మోసం గ్యారింటి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలో భూ దందాలు ఎక్కువ అవుతున్నాయని వీటిపైన విచారణ చేపట్టి అర్హులైన వారికి ఇంటిపట్టాలు ఇచ్చి న్యాయం చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనపగుట్ట, కోళ్ళబైలు, జగన్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, పోతబోలు పంచాయితీల్లో భూ దందాలకు సంబంధించి దళారుల పెత్తనం ఎక్కువైందన్నారు. దళారులపైన చర్యలు తీసుకొని భూ ఆక్రమణలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్, ఈశ్వర్‌నాయక్, శారదారెడ్డి, వైసిపి నాయకులు మిట్టి మల్లికార్జునరెడ్డి, విఎస్.రెడ్డి, సుధాకర్, రఫి, బేరంగి రేవతి, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హంద్రీ-నీవా కాలువపై వంతెన నిర్మించాలి

నల్లగుట్టపల్లె గ్రామస్థులు నిరసన

నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని నల్లగుట్టపల్లె వద్ద వ్యవసాయ పొలాల మధ్యన పోతున్న హంద్రీ-నీవా కాలువపై వంతెన నిర్మించాలని సోమవారం నల్లగుట్టపల్లె గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. వంతెనకు సంబంధించి సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ హంద్రీ-నీవా కాలువపై వంతెన లేకపోవడంతో పొలాలకు వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాలువ నిర్మాణం చేపట్టేటప్పుడు అధికారులు వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే కాలువ పనులు పూర్తి అయినా వంతెన మాత్రం నిర్మించలేదన్నారు. కాలువలో నీరు ప్రవహిస్తే పశువులు, రైతులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. కాలువలో నీటి ప్రవాహం ఎక్కువైతే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి నల్లగుట్టపల్లె వద్ద హంద్రీనీవా కాలువపై వెంటనే వంతెన నిర్మించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

చౌకదుకాణాల నిర్వహణపై చర్యలు తీసుకోండి

మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :

ఏఓకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మున్సిపల్ పరిధిలో నియమ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా నడుపుతున్న చౌకదుకాణాలపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ డిమాండ్ చేశారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆయన డిఏఓకు చౌకదుకాణాల నిర్వహణపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌకదుకాణ డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతినెల 20నుంచి 1వ తేది వరకు వృద్ధులకు ఇంటివద్దకే రేషన్‌బియ్యం ఇవ్వాలన్నారు. కాని పట్టణంలో పలుచోట్ల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఇవ్వడం లేదని, చౌకదుకాణాలకు అందుబాటులో కూడా లేరన్నారు. రేషన్‌కోసం చౌకదుకాణాలకు వచ్చే కార్డుదారులను కూడా దుర్భాషలాడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. చౌకదుకాణాల వద్ద ధరల పట్టికను కూడా ఏర్పాటు చేయడం లేదన్నారు. కొలతల్లో కూడా తేడా ఉందని, కార్డుదారులను మోసం చేస్తున్నారని తెలిపారు. చౌకదుకాణాల వద్ద ఎలాంటి వసతులు లేకుండా డీలర్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు జిలానిబాషా, కార్తిక్, శ్రీనివాసులు, శశికుమార్, వినయ్, కార్తిక్, బాలక్రిష్ణ, మదన్ తదితరులు పాల్గొన్నారు.

స్థలం దురాక్రమనకు గురికాకుండా కాపాడండి

పీలేరు ఆగస్టు 18, ప్రభాతవార్త;

ఎస్సీ ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందడం లేదని, దళితుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములు దురాక్రమనకు గురికాకుండా అనుభవంలో ఉన్న దళితులకే అనుభవ పత్రం మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సోమవారం పీలేరు తాసిల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు. మాతమ్మ తల్లి ఆలయం వద్ద మా అనుభవంలో ఉన్న ప్రభుత్వ స్థలం గుడి అవసరాలు నిమిత్తం కేటాయించి అనుభవ పత్రం మంజూరు చేయాలని బండ్ల వంక నివాసులు ఎంఆర్‌పిఎస్ నాయకుల సహకారంతో సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో పీలేరు తాసిల్దార్ శివకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండపై ధీలు బోనాలు ఏర్పాటు చేసుకుని అక్కడి నుండి ఊరేగింపుగా పట్టణ పురవీధులలో ఊరేగింపులు నిర్వహించుకుని అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అయితే ఇదే సర్వే నంబర్‌లో మాజీ మిలటరీ వ్యక్తికి ఐదు సెంట్లు పట్టా మంజూరు చేశారని మిగతా ఇంకా ఏడు, ఎనిమిది సెంట్ల ప్రభుత్వ భూమి (బండ ఉందని) ఉందని అందులోకి మమ్మల్ని రానీయకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలకు ముందు కలెక్టర్ ఈ స్థలం పరిశీలించి అక్కడ జరిగే కట్టడాలను నిలుపుదల చేసి ఇది ప్రభుత్వ స్థలం ఇక్కడ ఎవరు ఎటువంటి కట్టడాలు కట్టరాదని అలా కట్టినట్టయితే కఠిన చర్యలు తీసుకోబడినని హెచ్చరించారని తెలిపారు దీనిపై ఉన్నత అధికారులు విచారించి గుడి అవసరాల నిమిత్తం, ఎస్సీ కమ్యూనిటీ హాలుకు అనుభవం అనుభవ పత్రం, కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరారు.

ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న దృ శ్యం

సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్..

కడప కార్పొరేషన్ ఆగస్టు 18 ప్రభాతవార్త:

సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేశామని సూపర్ హిట్ అయ్యాయని టిడిపి ప్రభుత్వం ఊదరగొట్టుకుంటుందని, కానీ సూపర్ సిక్స్ పథకాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. సోమవారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి

విద్యార్థులు టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలి

ఆకట్టుకొన్న హుమనైడ్ రోబో సమాదానాలు

జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభిస్తున్న దృశ్యం

విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు రోబో సమాదానం ఇస్తున్న దృశ్యం

కురబలకోట, ఆగస్టు 18 ప్రభాతవార్త :

ఇంజనీరింగ్ విద్యార్థులు టెక్నాలీజిపై అవగాహన పెంచుకోవాలని ముఖ్య అతిథి శ్రీకాంత్, కె.అరిమానిత్య అన్నారు. సోమవారం మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టుబి యూనివర్శిటిలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించారు. బెంగుళూరుకు చెందిన కజాబ్స్ ల్యాబ్ యూనివర్శిటి ఛీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో టెక్నాలజీపై పట్టు సాధిస్తే భవిష్యత్తు భాగుంటుందన్నారు. పరిశ్రమలకు తగ్గట్టుగా విద్యార్థులు నూతన టెక్నాలజీలపై పట్టు సాధించాలన్నారు. దానికి అనుగుణంగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. ప్రస్తుతం టెక్నాలజీల్లో రోబెటక్స్, డోన్ టెక్నాలజీ, అర్థిఫిషియల్ ఇంటలిజెన్స్ మొదలైన రంగాల్లో పట్టు ఉండాలన్నారు. నూరు సంవత్సరాల భవిష్యత్తుపై ఈ నాలుగు సంవత్సరాల్లో ఇమిడి ఉందని ఆయన తెలిపారు, యూనివర్శిటిలో ల్యాబ్‌లు, ఇంటర్నషిప్‌లను, అంతర్జాతీయ సదస్సులను సకాలంలో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రియాహుమనైడ్ రోబో ఆకర్షనీయంగా నిలిచి విద్యార్థులు, తల్లిదండ్రులకు స్వాగతం పలికింది. యూనివర్శిటి గురించి విద్యార్థులకు రోబో వివరించింది. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు రోబో చక్కటి సమాదానాలను ఇచ్చింది. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ రోబోను తిలకించారు. కళాశాల యూనివర్శిటి ప్రోఛాన్సలర్ ఎన్.ద్వారకనాథ్ మాట్లాడుతూ యూనవిర్శిటిలో చేరిన విద్యార్థులను తమపై నమ్మకంతో పిల్లల భవిష్యత్తు గురించి ఇక్కడ చేర్పించారని తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా తీర్చదిద్దుతామని తెలిపారు. విద్యార్థులు పరిశోదనారంగంలో రాణించాలని వాటిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. మొదట ముక్య అతిథి శ్రీకాంత్, ప్రోఛాన్సలర్ ఎన్.ద్వారకనాథ్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విభాగాదిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

భారీ వర్షాలపై విద్యుత్ శాఖ హెచ్చరిక..!

జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడం, సోమవారం నాటికి వాయుగుండంగా బలపడుతుందని వాతావరణ శాఖ అంచనా వేయడంతో విద్యుత్ శాఖ అధికారులు అన్నమయ్య జిల్లాలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య జిల్లాలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. వర్షపు వేళ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాల దగ్గర గుమికూడవద్దని చెప్పారు. తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్ చేయవద్దని, ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్తపడాలని, ఇంటి వద్ద ఇనుప రాడ్లు, సిమెంట్ రాడ్లు, టిన్ షీట్లు వంటివి బహిరంగ ప్రదేశాల్లో ఉంచవద్దని, ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దని, ఇలాంటివి ఏమైనా ఉంటే వెంటనే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వాలన్నారు. వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దని, తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే పై నెంబర్కు తెలియజేయాలన్నారు. ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోవాలని, వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దని, విద్యుత్ తీగలు, స్తంభాల దగ్గర గుడారాలు, షెడ్‌లు, టెంట్లు వేశాకూడదని, పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఆడకూడదని, వర్షాకాలంలో ఇంటి లోపలికి వచ్చే కరెంట్ షాక్‌లను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాళ్లన్నారు. ఇంటిలో ఫ్యూజ్ లైన్లు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని, తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్‌లను తాకవద్దని, మోటార్ వాడకం తగ్గించాలని కూడా విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

శ్రీ మాతాంగి మహాపీఠం ఈ ప్రాంత వాసులకు వరం

లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 18, ప్రభాత వార్త

శ్రీ మాతాంగి మహాపీఠం ఈ ప్రాంత వాసులకు వరంలాంటిదని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రాయచోటి వేంపల్లి మార్గంలోని దొరిచెరువు వద్ద వెలిసిన శ్రీ మాతాంగి మహా పీఠంను సందర్శించి మహా నందగిరి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న ఎంపీ పీ సుదర్శన్ రెడ్డి, సర్పంచులు వెంకట నారాయణ రెడ్డి, కాలాడి జనార్దన్ రెడ్డి పలువురు. మహానందగిరి స్వామి వారు ఎంపీపీ సుదర్శన్ రెడ్డిని స్వాగతిస్తూ దుశ్యాలు వాళ్లతో సత్కరించారు. శ్రీ మాతాంగి మహాపీఠం ఆలయం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి భక్తి మార్గంలో నడవడం ఎంతో సంతోషంగా ఉందని సుదర్శన్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీ మాతాంగి మహాపీఠం నిర్మాణం కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని మహానందగిరి స్వామి వారికి తెలియజేశారు.

రేపు వరసిద్ధి వినాయక వార్షికోత్సవ వేడుకలు

దువ్వూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని కేసీ కాలువ పక్కన ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు బుధవారం 20వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. 20 సంవత్సరాలుగా ఈ దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా బుధవారం 8గంటలకు మంగళ వాయిద్యములతో స్వామికి సుప్రభాత సేవ, పంచామృతాలతో అభిషేకం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే మహా గణపతి పావనం సహిత లక్ష్మీ నరసింహ స్వామికి నవగ్రహ హోమములు, సాయి బాబాకు పూజలు, 11 గంటలకు మంగళ హారతి తదితర కార్యక్రమాలు జరుగునని అన్నారు. అలాగే 12గంటలకు మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఉంటాయాని తెలిపారు. అలాగే సాయంత్రం గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రామస్తులు అందరూ పాల్గొని శ్రీ వరసిద్ధి వినాయక వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సై చొరవతో రోడ్లపై మురుగు నీరు తొలగింపు

పెండ్లిమర్రి, ఆగస్టు 17, ప్రభాతవార్త:

మండలంలోని తుమ్మలూరు గ్రామ పంచాయతీ గోపరాజుపల్లె గ్రామంలో వీధి రోడ్లు వర్షపు నీటితో బురదమయం అయ్యి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఎస్సై మధుసూతన్‌రెడ్డికి తెలియడంతో ఆయన చొరవతో తెదేపా నాయకుడు ఈశ్వర్‌రెడ్డి కలిసి గ్రామంలోని రోడ్లపై ఉన్న బురదను, నీటిని డోజర్ సహాయంతో తొలగించి రోడ్లను శుభ్రం చేయించారు. దీంతో గ్రామస్థులు, ప్రజలు వారి దాతృత్వానికి సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

కుడి ఎడమ కాలువలో చెట్లను తొలగించండి

సుండుపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త :

సోమవారం సాయంత్రం మండలంలోని పించ ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని క్రిందకు విడుదల చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో అన్నమయ్య జిల్లా ఆదర్శ రైతు అమ్మనాయక్ అర్జీ ఇచ్చి మాట్లాడుతూ కుడి కాలువ దాదాపు 7 కిలోమీటర్ల దూరం ఉంది దాని కింద సాగు 2211 ఎకరాల సాగు భూమి కలదు మరియు ఎడమ కాలువ పొడవు తొమ్మిది కిలోమీటర్లు ఉంది దాని కింద సాగు 15 ఎకరాల 62 సెంట్లు సాగు తల ఉంది అప్పట్లో 80 అడుగులు నీటి మట్టం ఉన్న చివరి వరకు నీళ్లు వచ్చి పారుదలు ఉండేదని ప్రస్తుతం 102 అడుగులు నీటిమట్టం ఉన్న కాలువల చివర వరకు నీరు లేకుండా సాగు దల నిలిచిపోయిందని అందుకు గల కారణం రెండు కాలువల్లో కంపచెట్లు చెత్తాచెదారంతో నీటికి అడ్డంగా ఉండడం వలన నీరు రెండు కాళ్లకు రావట్లేదని తెలియజేశారు. పించా డ్యాం పైగా రావడానికి పోవడానికి చాలా కష్టంగా ఉంది రోడ్డు లేని కారణంగా కనుక త్వరలో తప్పనిసరిగా రోడ్డు నిర్మాణం చేస్తే అత్యవసరానికి పోవడానికి రావడాని ఆస్కారం ఉంటుందని, ముదంపాడు క్రాస్ దగ్గర ఉన్న రోడ్డు పించ గేట్లు ఎత్తే ఆ మట్టి తొలగిపోయి రావోకపోకలు నిలిచిపోతాయి అని చెప్పడం జరిగిందని, మామిడి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నాలుగు రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామన్నారు ఇంత వరకు చెల్లించలేదని, అందుకు కలెక్టర్ గారు స్పందిస్తూ త్వరలోనే అందేటట్లు చేస్తామని చెప్పడం జరిగింది. పింఛ ఎస్ ఈ, డిఇ పించా కాలువలను హిటాచి ద్వారా కంపచెట్లు తొలగిస్తామని చెప్పడం జరిగిందని తెలియజేశారు

చినుకు పడితే... చిత్తడే చిత్తడి...

పోరుమామిళ్ల రూరల్ ఆగస్ట్ 18 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల పట్టణం లో చినుకు పడితే చిత్తడే చిత్తడిగా మారిపోయి ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ ఫణిరావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోరుమామిళ్లమేజర్,రంగసముద్రం గ్రామ పంచాయతీల లోగతరెండుసంవత్సరములనుండి నత్త నడిచిన విదంగారోడ్డు పనులు జగుతూనే ఉన్నాయని కాంట్రాక్టర్లు అధికారులు ఇష్టారాజ్యంగా ఎక్కడ పడితే అక్కడ గోతులు తీసి డ్రైనేజీ కాలువల నామరూపాలు లేకుండా త్రవ్వేశారన్నారు. దీంతో ఒకప్రక్క వాహనా ల ఎగురుతూ ఉంటే, మరొక ప్రక్క చిన్న పాటి చినుకులు పడినా వర్షపు నీళ్లుఎటుపోయేందుకుదారిలేక రోడ్లు పైకి చేరి చిన్న చేరువులామారి పోతుందని ఆయన మండిపడ్డారు. జలమయమైన రోడ్లల్లో ఎక్కడ ఏ గుంత ఉండొఎవరికి ప్రాణాల మీద కు తెస్తుందో తెలియని పరిస్థితిఏర్ప డిందన్నారు.పాదచారులు, వాహన దారులు పోవడానికి కష్టతరంగా ఉందన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా,ఎన్ని కూటమిలు వచ్చినా ఏ మేజర్ పంచాయతీఐనా మన పోరుమామిళ్ల బాగుపడే రోజులు కనిపించే పరిస్థితిలేదన్నారు. పోరుమామిళ్ల పట్టణంలో ప్రధానరోడ్డు నుండి ఎన్నో నగరాలకు రాజమార్గంగా ఉన్న పట్టించుకునే నాధుడులేడన్నారు. వ్యాపార వేత్తలను వ్యాపారాలు లేక బాడుగలుకట్ట లేక ఈరోడ్ల వల్ల మనోవేద అనుభవిస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే రోడ్డు కు మరమ్మతులు చేపట్టి బాగు చేయాలని కోరారు.

డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయించండి

సుండుపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త :

మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రమైన రాయచోటికి వెళ్లేందుకు రెండు లైన్ల రహదారి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చూడాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బూత్ కమిటీల ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్ మరియు మండల నాయకులు కలిసి సోమవారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మండల ప్రజలు విద్యార్థులు ప్రతిరోజు బస్సులలో, ఆటోలలో మరియు ద్విచక్ర వాహనాలలో ప్రయాణిస్తూ రద్దీగా ఉంటుందని వారు వినతిపత్రంలో తెలిపారు. సరైన రోడ్డు మార్గం లేక ఎంతో మంది అవస్థలు పడుతూ వ్యయ ప్రయాసాలకు ఓర్చుకుంటూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం కొనసాగిస్తున్నారని, రోడ్డు సరిగ్గా లేక నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని మరికొందరు వికలాంగులుగా మరి ఇబ్బందులకు గురయ్యారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే సుండుపల్లె పట్టణ ప్రధాన రహదారిపై దిగువ గుల్లవాండ్లపల్లె నుండి కెనరా బ్యాంక్ వరకు ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి మురుగునీరు మరియు వాట్సాప్ నీరు నిలిచిపోయి వాహనదారులకు మరియు కాలినడక సాగించే ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఇటువంటి సమస్యలపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో కోరుకున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీల రూపంలో విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజాసమస్యల పట్ల ప్రజలు ఇచ్చిన అర్జీలు స్వీకరించి వీటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు విన్నవించే సమస్యల పరిష్కారానికి తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మౌళిక వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ప్రతి సోమవారం పిజిఆర్ఎస్‌లో ప్రజలు విన్నవించే సమస్యలను పరిశీలించి గడువులోపల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన మదనపల్లె అర్బన్, రూరల్, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల అధికారులతో ప్రజాసమస్యలపై చర్చించారు. పిజిఆర్ఎస్‌లో ప్రజలు ఎన్ని సమస్యలు విన్నవించారు అన్న విషయాన్ని తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

కడప, ఆగస్టు.18. ప్రభాతవార్త :

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా ఆయా పిర్యాదుల పై క్షేత స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలు మూలల నుండి వచ్చిన 149 మంది పిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, పాల్గొన్నారు.

చెయ్యేరు నది పరివాహక ప్రాంతంలో

అప్రమత్తంగా ఉండండి..!

ఇక్కడ ప్రజలకు రెవిన్యూ,పోలీస్ వారి హెచ్చరిక.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లాలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ సమాచారం. ఈ వర్షాలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో ఖరీఫ్ కాలాన్ని జూన్ మాసం నుంచి సెప్టెంబర్ మాసం వరకు లెక్కేస్తారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల వల్ల చెరువులకు, మడుగులకు, కుంటలకు వరి సాగుకు అవసరమైన వర్షం నీరు వచ్చి చేరితే ఆయకట్టు రైతులు ఖరీఫ్ పండించుకునే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. కాగా ప్రస్తుతం పడుతున్న వర్షాలు రబి పంటకు కూడా ఉపయోగపడే అవకాశం ఉన్నట్టు ఆయకట్టు రైతులు పేర్కొంటున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెయ్యేరు నదికి నీటి ప్రవాహం వచ్చే అవకాశం ఉన్నట్టు ఇరిగేషన్ అధికారులు చెప్తున్నారు. సోమవారం పించా వరద నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని డ్యాం గేట్లు ఏత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో దిగువనున్న చెయ్యేరు నదిలో వరద నీటి ప్రవాహం అధికమయ్యే అవకాశాలున్నాయి. దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎవరు కూడా చెయ్యేరు నదిలోకి దిగరాదని, వెళ్లరాదని హెచ్చరిస్తున్నారు. పిల్లలను తమ తల్లిదండ్రులు జాగ్రత్తగా ఇంటి వద్దే ఉంచుకోవాలని సూచిస్తున్నారు. జిల్లా స్థాయి ఉన్నత అధికారులు ఎవరూ చెయ్యేరు నదిలోకి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. చెయ్యరు నది పరివాహక ప్రాంతాలైన బాలరాజుపల్లి, అన్నమయ్య డ్యాం,పులపుత్తూరు,నందలూరు మండలాల్లోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూడా హెచ్చరిస్తున్నారు. మొత్తానికి భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్నమయ్య జిల్లా వ్యాపితంగా అపరిశుభ్రత కారణంగా పట్టణ ప్రాంతాల్లో సైతం చిత్తడిగా తయారైంది. పారిశుద్ధ్య లోపం కారణంగా మున్సిపాలిటీలో సైతం పలుచోట్ల దుర్వాసన కూడా వెలువడుతున్నది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా కారణంగా వర్షపు మురికి నీటి కుంటలతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొత్తానికి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆయకట్టు రైతులతో పాటు ఉద్యాన పంటల రైతాంగం ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్నా..

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 17, ప్రభాతవార్త:

భారీ వర్షాల నేపథ్యంలో పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రజలను పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు. ప్రొద్దుటూరు రూరల్ పీఎస్ పరిధిలోని ఆర్టీపీపీ రహదారిపై భారీ వర్షాల నేపథ్యంలో పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తోంది. రూరల్ సీఐ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో ఎస్సై కేసీ రాజు, సిబ్బంది కాజ్‌వేపై సోమవారం బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. అత్యాధునిక డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ఉంచుతూ నదీ పరివాహక ప్రాంతాల్లో ఎవరైనా ఉంటే వారిని వెంటనే అప్రమత్తం చేస్తూ అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచిస్తున్నారు.

విదేశాలకు పంపుతానని మోసగించిన ఏజంటుకు ముందస్తు బెయిల్ నిరాకరించిన సుప్రీం కోర్టు

బద్వేలు లీగల్, ఆగష్టు 18 ప్రభాతవార్త :

విదేశాలకు ప్రత్యామ్నాయ మార్గాలలో పంపిస్తానని హామీ ఇచ్చి దాదాపు రూ.65 లక్షలకు మోసం చేసిన డమ్మీ ఏజంటుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి దేశ అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. వివరాలలోకి వెళితే... అమెరికాలో అరెస్ట్ అయి భారత్‌కు త్రిప్పి పంపబడిన ఓ వ్యక్తి పిర్యాదు మేరకు ఐపిసి సెక్షన్-120(బి), 370, 406, 420 మరియు బిఎన్ఎస్-506 లోని సెక్షన్-316(2), 318(4), 143, 61(2), 351(3) క్రింద డమ్మీ ఏజంటు నేరాలకు పాల్పడినట్లు ఎఫ్ఐఆర్ దాఖలైంది. సదరు వ్యక్తి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్‌ను జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. హర్యాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో పంజాబ్, హర్యాణ హైకోర్టు తనకు ముందస్తు బెయిల్ నిరాకరించిన తరువాత పిటీషనర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇందులో వున్న నేర తీవ్రతను పరిగణన లోనికి తీసుకుని ప్రస్తుత బెంచ్ ఆ ఉత్తర్వులలో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. పిటీషన్‌ను తిరస్కరిస్తూ పిటీషనర్‌పై "చాలా తీవ్రమైన ఆరోపణలు" వున్నాయని పేర్కొంటూ రు.43 లక్షలు చెల్లిస్తే వివిధ దేశాల ద్వారా అతడిని అమెరికాకు పంపుతానని ఏజంటు హామీ ఇవ్వడమేగాక ప్రధాన నిందితుడు పిర్యాదుదారుని సెప్టెంబర్ 2024 లో దుబాయ్‌కి పంపి అక్కడి నుండి వివిధ దేశాలకు, తరువాత పనామా అడవులకు, ఆ పై మెక్సికోకు పంపాడు. తే.01.02.2025 దీన ప్రధాన నిందితుడి ఏజంట్లు అతడిని అమెరికన్ సరిహద్దును దాటించారు. పిర్యాదుదారుణ్ణి అమెరికన్ పోలీసులు అరెస్టు చేసి జైలులో పెట్టి ఫిబ్రవరి 16, 2025 తేదీన భారత దేశానికి త్రిప్పి పంపారు. నిందితులు పిర్యాదుదారుని తండ్రి నుండి రు.22 లక్షలు తీసుకుని మోసగించాడని పేర్కొంటూ హైకోర్టు అతనికి ముందస్తు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించి పిటీషనర్‌కు కూడా నేర చరితలు వున్నాయని, గతంలో కూడా ఇలాంటి నేరాలలో పాల్గొన్నాడని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ విషయాలను పరిగణన లోనికి తీసుకున్న సుప్రీం కోర్టు ధర్మాసనం పిటీషనర్‌కు ముందస్తు బెయిల్ నిరాకరించింది. "కేసు ప్రారంభ దశలో వుంది, అరెస్టుకు ముందు బెయిల్ పొందేందుకు పిటీషనర్ అర్హుడని చెప్పే అసాధారణమైన పరిస్థితిని పిటీషనర్ న్యాయవాది చూపలేకపోయారు, ముందస్తు బెయిల్ మంజూరు చేసే అధికారాన్ని ఉపయోగించేటపుడు కోర్టు జాగ్రత్తగా వుండి అసాధారణమైన పరిస్థితులు ఉన్నాయని కోర్టుకు నమ్మకం కలిగినపుడు మాత్రమే బెయిల్ మంజూరు చేయాలని నొక్కి వక్కానిస్తూ ఈ తీర్పును వెలువరించింది. (ఓం ప్రకాష్ ఎదిరి స్టేట్ ఆఫ్ హర్యాణ ఎస్ఎలిపి (సిఆర్ఎల్) నెం.008965/2025)

విశ్వంలో అవగాహన సదస్సు

కురబలకోట, ఆగస్టు 18 ప్రభాతవార్త :

అంగళ్ళుకు సమీపాన విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం రీచర్చ్ ఫండింగ్ ఏజెన్సీ పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథి బెంగుళూరుకు చెందిన డిఆర్‌డిఓ సైంటిస్టు డాక్టర్ టి.రామ్‌ప్రభు మాట్లాడుతూ ఫండింగ్ ఏజెన్సీ పై అధ్యాపకులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఫండింగ్‌స్కీమ్స్ డిపార్ట్‌మెంటు ప్రొపెసల్ ప్రాసెస్,స్పేస్ ఎనర్జీ అగ్రికల్చర్ తదితర సెక్టార్స్ లో ఫండింగ్ రకాల విశిష్టత గురించి ఆయన వివరించారు. ఉమెన్స్ లీడర్‌షిప్, పిడిఎఫ్, టీచర్స్ అసోసియేషన్ ఫర్ రీచర్స్. ఎక్సలెన్స్ సోషియల్ సైన్స్ రీచర్స్ ఫండింగ్ ఏజెన్సీ పై ఆయన వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి మాట్లాడుతూ రీచర్చ్ పండింగ్ ఏజెన్సీల ద్వారా విద్యావిదానంలో వినూత్నమైన మార్పులు వస్తున్నాయని అధ్యాపకులు, తమ నైపుణ్యాలను పెంచుకోవాలని కోరారు. ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎస్.గౌష్‌బాషా, విభాగాదిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నాగశిలల ప్రతిష్ట

గాలివీడు, ఆగస్టు 18(ప్రభాతవార్త):

మండలంలోని పూలికుంట గ్రామం గొందిపల్లిలో వెలసిన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ ప్రాంగణంలో నాగశిలలను ప్రతిష్ట